హైదరాబాద్ వార్త



# నిమ్స్‌లో నర్సుల ఆందోళన

## కొన్నిగంటలపాటు ఆగిన ఎమర్జెన్సీ సేవలు

### ఉన్నతాధారులతో చర్చల అనంతరం ఆందోళన విరమణ

హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: పంజాగుట్టలోని నిమ్స్‌లో నర్సులు ఆందోళనకు దిగారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హాస్పిటల్ ముందు నర్సులు పెద్దఎత్తున బైఠాయించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎమర్జెన్సీ సర్జరీలకు సైతం ఆటంకం ఏర్పడింది. దీంతో రోగులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం రాత్రి నుంచి నర్సులు ఆందోళనకు దిగగా సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన ఆపేది లేదని నర్సులు చెప్పారు. ఇంఛార్జ్ డైరెక్టర్ అదనపు డ్యూటీలు వేస్తూ ఒత్తిడికి గురి చేస్తున్నారని నర్సులు ఆరోపించారు. అయితే ఈమెమోలను వెనక్కి తీసుకోవాలని అలాగే ప్రస్తుత డైరెక్టర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో త్రిసభ్య కమిటీ నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో సమావేశం అయ్యారు. తక్షణమే మెమోలను వెనక్కి తీసుకుంటేనే విధులకు హాజరవుతామని స్పష్టం చేశారు. దీంతో వారు సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించారు.





ప్రారంభానికి సిద్ధమైన ఎల్‌బినగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి

# బ్లూక్రాస్‌సోసైటీకి వీధి కుక్కలు



తాండాలో బ్లూక్రాస్ సోసైటీ వాహనం

దుండిగల్, మార్చి 21 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ తాండా-1,2, గాగిల్లాపూర్ తాండాలలో ఉన్న వీధి కుక్కలను మంగళవారం బ్లూక్రాస్ సోసైటీకి అప్పగించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల నుండి ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా నివారణ చర్యలలో భాగంగా ఈరోజు బ్లూక్రాస్ సోసైటీకి వారికి 20కి పైగా కుక్కలను అప్పగించడం జరిగిందన్నారు. వారు వీధి కుక్కలను తీసుకెళ్ళి పిల్లలకు పుట్టకుండా స్టిరలైజేషన్ ఆపరేషన్, యాంటి రేబీస్ టీకాలను వేసి వదిలి పెట్టడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో కుక్కలు డిహైడ్రేషన్ వలన వింతగా ప్రవర్తిస్తాయని వాటికి కావాల్సిన త్రాగునీరు, ఆహారం పిల్లలు తిరగని ప్రదేశాలలో అందించాలని సూచించారు. కార్యక్రమంలో జవాన్లు ఎల్లయ్య, బ్లూక్రాస్‌సోసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల ఆందోళన.. అరెస్టు

## సీఐ అశోక్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్



జిల్లా కోర్టు వద్ద ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

ఎల్.బి.నగర్, మార్చి 21 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కోర్టు వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. జిల్లా కోర్టులోని న్యాయవాదులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడంతో జిల్లా న్యాయస్థానం పరిధిలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. న్యాయవాది సత్యనారాయణపై ఘట్కేసర్ పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసు నమోదు చేయడం పట్ల న్యాయవాదులు జిల్లా కోర్టు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదిపై అక్రమ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఘట్కేసర్ సీఐ అశోక్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కోర్టు ఆవరణలో ఆందోళన చేస్తున్న న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైల్ శిక్ష

గోషామహల్, మార్చి 21 ప్రభాతవార్త: నాంపల్లి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరిక రెండు నెలలు,మరోకరికి నెల రోజలు,మరోముగ్గురికి ఐదు రోజుల పాటు మూడవ మెట్రోపాలిటిన్ న్యాయస్థానం జైల్ శిక్ష విధించింది.ట్రాఫిక్ పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం...స్టేషన్ పరిధిలో డ్రంకన్, డ్రైవ్‌చేపట్టగా మహేష్‌యాదవ్ నాలుగసారి పట్టుబడినందుకు 60 రోజుల పాటు జైల్‌శిక్ష,మాసన్నకు 30 రోజులు,కిషోర్,షేక్‌ఖాజా పాషా,అబ్దుల్ రషీద్‌లకు ఐదురోజులపాటు జైల్ శిక్ష విధించారు. డ్రంకన్‌డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడిన 14మందికి 2100 రూపాయల జరిమాన విధించినట్లు నాంపల్లి ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## టీఎస్‌పీఎస్సీ లీకేజీ కుంభకోణంలో అసలైన వారిని వదిలి పెట్టి

# కాంట్రాక్టు ఉద్యోగులను అరెస్టు చేస్తున్నారు

తార్నాక, మార్చి 21 ప్రభాతవార్త: టీఎస్‌పీఎస్సీ లీకేజీ కుంభకోణంలో అసలైన వారిని వదిలి పెట్టి కాట్రాక్ట్ ఉద్యోగులను అరెస్టు చేస్తున్నారని ఐక్య విధ్యార్థి సంఘాల నాయకులు విజయ్, భీమ్‌రావు నాయక్ మండిపడ్డారు. ఈ మేరకు వారు ఓ.యూలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లీకేజీలను నిరసిస్తూ ఈ నెల 24న ఓ.యూలో నిరుద్యోగ మార్చి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విధ్యార్థులకు భరోసాను కల్పించేందుకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మార్చ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను, అవినీతి అక్రమాలను తెలియజేస్తామని పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ పీఏకు రాజశేఖర్‌కు సంబంధాలు న్నాయని అతనిని అరెస్టు చేసి సిబిఐచే విచారిస్తే అందరు బయటకు వస్తారని తెలిపారు.

# పద్మశాలిపురంలో పర్యటించిన కార్పొరేటర్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో కొత్తగా సిసి రోడ్లు,భూర్భ డ్రైనేజీ వ్యవస్థ సమస్య,రహదారుల మరమ్మతులు తదితర మౌళిక వసతుల కల్పన కోసం బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.



రంజాన్ మాసానికి మక్కామసీదులో ఏర్పాట్లు







## రేవంత్ రెడ్డి ఒయూకు వస్తే అడ్డుకుంటాం

తార్నాక, మార్చి 21 ప్రభాతవార్త: టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి ఒ.యూకు వస్తే అడ్డుకుంటామని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఆయన ఒ.యూలో మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీక్‌కు ఆద్యుడు రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పేపర్ లీకేజీపై ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపనలు చేస్తున్న రేవంత్ రెడ్డికి తగిని గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అందుకే పేపర్ లీకేజీపై సిట్ విచారణ జరుగకుండా నిందితుడైనా రాజశేకర్‌రెడ్డి బార్యతో రేవంత్ రెడ్డి కేసు వేయించారని ఆరోపించారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR**
**O.S. No. 166 OF 2023**

Between:
Vedantam Leela and another ...PLAINTIFFS
AND
The Tahsildar and All that Concerned ...DEFENDANTS

To,
- The Tahsildar, Saroomagar Mandal
- All that Concerned

**PUBLIC NOTICE**

Whereas the abovenamed Plaintiffs – Vedantam Leela and Vedantam Lakshmi Sai Bhavani filed the above-captioned suit to declare them as the Legal Heirs of Late Vedantam Seshaiah Shastri in respect of the Suit Schedule Property i.e., All that premises bearing semi-furnished Flat No. 402 in Fourth Floor of the complex known as "Sai Residency" with a Plinth area of 1035 sq. ft. including common area and car parking area along with undivided share of land admeasuring 40 sq. yds. Out of 360 sq. yds. (i.e., Plot No. 32 Part admeasuring 90 sq. yds., Plot No. 32 Part admeasuring 90 Sq yds. And Plot No. 33 part admeasuring 180 Sq. Yds.) in Survey No. 66/12 (Old); New Sy. No. 9 situated at Ward No. 3, Block No. 12, Rockhills in Mansoorabad Village, Saroor nagar Mandal, Ranga Reddy District, within the limits of L.B. Nagar Circle, Greater Hyderabad Municipal Corporation. The said matter stands posted to **27.03.2023** before the Hon'ble Principal Junior Civil Judge Ranga Reddy District at L.B. Nagar. You may appear before the Hon'ble Court by **10:30** a.m. on **27.03.2023** failing which the matter will be decided on merits.

**MURTHY MAAN**
Advocate,
Ground Floor, 3-6-369/A/18, SVSKL Mansion,Himayath Nagar, Street No. 1 Hyderabad-29,Telangana

**IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.**
**O.S. No. 825 of 2023.**

Between:
Smt. Chilampalli Padmaja and Others. ....... **Plaintiffs.**
AND
1. Mandal Revenue Officer, Nampally Mandal, Hyderabad.
2. State Bank of Hyderabad, Triveni Complex Branch,Abids, Hyderabad.
3. State Bank of Hyderabad, SMEC Centre, Patny Centre, Secunderabad.
4. All Concerned. ...... **Defendants.**

To
All Concerned.

Please take notice that the Plaintiffs herein have filed the above Suit against the above mentioned defendants, seeking a Declaration that they are the Legal Heirs of Late Sri. Chilampalli Shiva Kumar, who died on **31-05-2020** and for Mandatory Injunction against the Defendants No. 2 and 3 to deliver the title deed of Late Chilampalli Shiva Kumar to them. If any person(s) have got any objection against the Declaration and Mandatory Injunction as sought by the plaintiffs, may appear before the Hon'ble Court either in person or through an Advocate on **11th April, 2023, at 10.30 A.M,** otherwise the matter will be heard and decided exparte.

//BY THE ORDER OF THE COURT//
**M.VENKAT NAGESH, B.Sc., LL.M.**
ADVOCATE
Shantiniketan Apartments, Mylargadda, Seetaphalmandi, Secunderabad-61.
**Ph. No: 98489 92410**

## దేవాలయ హుండీల లెక్కింపు



జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం హుండీలు లెక్కింపు చేస్తున్న ఆలయ సిబ్బంది

యూసుఫ్‌గూడ, మార్చి 21, ప్రభాతవార్త : జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప , సాయిబాబా దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది. సుమారు 55రోజులకు గాను రూ.1,30,270 ఆదాయం వచ్చినట్టు దేవదాయ ధర్మ దాయ శాఖ ట్రస్ట్ పోటీ చైర్మన్ చిన్నరమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ కె.మోహన్‌రెడ్డి, కార్యనిర్వాహక అధికారి కె.జయరామయ్య, పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కుట్ర పన్ని దాడుల చేయిస్తున్నది

సైఫాబాద్, మార్చి 21 ప్రభాత వార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇడి, సిబిఐ సంస్థలతో తెలంగాణ రాష్ట్రంలో దాడులు చేయిస్తున్నదని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు ఆరోపించారు. నిన్నమొన్నటి వరకు మంత్రులపై దాడులు చేయించిన ప్రభుత్వం ఇప్పుడు మరింత కక్షతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఇడితో దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు. ఆది నుంచి ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణపై కక్ష పెంచుకున్నారన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలి : మేయర్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో జరిగే అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పలు వార్డులలో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను మేయర్ పరిశీలించారు. అక్కడే ఉన్న కాంట్రాక్టర్లతో మాట్లాడి నాణ్యతా విషయంలో రాజీ పడవద్దని, మనం చేసిన అభివృద్ధి ఫలాలు పది కాలాల పాటు ప్రజలకు అందాలన్న బాధ్యతతో పనులు చేయాలని సూచించారు. ప్రజా సేవ చేసే అవకాశం లభించడం మన అదృష్టమని, పదవిలో ఉన్నన్ని రోజులు ప్రజలకు మేలు జరిగే పనులే చేసేందుకు అంకిత భావంతో పని చేస్తానని మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. హరితహారం, పరిశుభ్రతలో కార్పోరేషన్ ప్రజలను సైతం భాగస్వాములను చేస్తున్నట్లు మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు.



చార్మినార్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రగతి భవన్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు

## CLASSIFIEDS

**పాస్‌పోర్టు పోయినది**

★ తుమ్మల కీర్తి వర్ధన్‌రెడ్డికి చెందిన పాస్‌పోర్టు నెం. B2228801 హైదరాబాదులో పోయినది. ఒకవేళ దొరికినట్లయితే దయచేసి తుమ్మల కీర్తి వర్ధన్‌రెడ్డి (Pl. నెం. 402, 87-90, సాహిత అబోడ్ అన్నపూర్ణ సొసైటీ, మల్కాజ్‌గిరి)ని సంప్రదించగలరు. 9866011429.

(Ro.No. 063452)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## రెవెన్యూ మేళాకు స్పందన



ధరఖాస్తు స్వీకరిస్తున్న సిబ్బంది

దుండిగల్, మార్చి 21 ప్రభాతవార్త : దుండిగల్ పురపాల కసంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ మేళాకు మంచి స్పందన లభించింది. ఈసందర్భంగా కమీషనర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ రెవిన్యూ మేళాలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సెక్షన్ క్లర్క్ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, మార్చి 21 ప్రభాతవార్త : నర్సాపూర్‌లోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామిని మంగళవారం ప్రభుత్వవిప్, మేడ్చల్‌జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బిలో కొనసాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 21, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి డివిజన్‌లో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం అట్టహాసంగా కొనసాగుతుంది. మంగళవారం కెపిహెచ్‌బి ఫేజ్ 6 నేతాజీ గ్రౌండ్ నుండి మొదలుకొని ఇంటింటికి తిరిగి తెదేపా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించి కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు శివసత్య నారాయణ, చిరుమామిళ్ళ ఉమా, అన్నే సుబ్బరామశాస్త్రీ, కిషోర్ కేతినేని, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జీవన్ చౌదరి, అశోక్ కంఠమనేని, అట్లూరి ప్రవీణ్, కొల్లూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.







## కులమతాలకు అతీతంగా పండగలు



ఎర్రగడ్డలో రంజాన్ పండుగ పురిష్కరించుకుని పేదలకు బియ్యం పంపిణి చేస్తున్న సనత్‌నగర్ సిఐ ముత్తుయాదవ్

యూసుఫ్‌గూడ, మార్చి 21, ప్రభాతవార్త : పండుగ పర్వది నాలను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం నగరం యొక్క ప్రత్యేకత అనీ సనత్‌నగర్ సిఐ ముత్తు యాదవ్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలో డివిజన్ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ షరీఫ్ ఖురేషి ఆధ్వర్యంలో దాదాపు 5వందల మంది పేద ముస్లింలకు బియ్యం,ఖర్జూరాలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మహ్మద్‌షరీఫ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, కాంటెస్టెడ్ కార్పోరేటర్ పల్లవి మహేందర్ యాదవ్, హజీమ్, సయ్యద్‌రసూల్, అప్సర్, అహ్మద్, సర్దార్, ఉమర్, బాలకృష్ణ, తరుణ్, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎంపీ రంజిత్‌రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 21, ప్రభాత వార్త : పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు గుర్తుంచుకుని మంచిగా చదవాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంశీగూడ ప్రభుత్వ పాఠశాలలో చేవెళ్ళ ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి సహకారంతో పదోవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను స్థానిక కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

